RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 235 పేజీలు - 08 శుక్రవారం 18 జులై 2025

## బిఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

### - సిట్ ముందు వాంఙ్మూలం ఇచ్చిన తీన్మార్ మల్లన్న

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై17:** బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన హాజర య్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్మె ంట్‌ను సిట్ అధికా రులు రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో మా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజల అభిష్టానికి మద్దతుగా పోరాడుతున్నాననే నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసు కోవడానికి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్‌కి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే



### ఢిల్లీలో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

- కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే
- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై17:** పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది.

మిగతాది 2లో...



# నాటో ద్వంద్వ ప్రమాణాలు

- నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన
- రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలకు నాటో చీఫ్ హెచ్చరిక
- 100 శాతం సెకండరీ ఆంక్షలు విధిస్తామని స్పష్టీకరణ
- నాటో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందన్న భారత విదేశాంగ శాఖ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై17:** రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే తీవ్ర ఆంక్షలు విధించే అవకాశం ఉందని నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ హెచ్చరించిన నేపథ్యంలో, భారత్ గట్టి స్పందనను వ్యక్తం చేసింది. ఈ విషయంపై ద్వంద్వ ప్రమాణాలను అనుసరించవద్దని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. భారత్‌కు ఇంధన భద్రత అత్యంత ప్రాధాన్యత అని, ఈ విషయంలో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలు మరియు ప్రపంచ పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని ఉద్ఘాటించారు.మార్క్ రూట్, అమెరికా సెనేటర్లతో కలిసి వాషింగ్టన్‌లో జరిగిన ఒక సమావేశంలో, భారత్, చైనా, బ్రెజిల్‌లు రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగిస్తే 100 శాతం సెకండరీ ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు మిగతాది 2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



- స్పందించిన బండి సంజయ్
- కేసీఆర్ చేసిన పాపాల వల్ల నోటీసులు వచ్చాయన్న బండి సంజయ్
- తనతో పాటు కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపణ
- తనకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానన్న బండి సంజయ్

2లో.

# క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

### సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

- అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు
- తనకు డ్రగ్స్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్న
- ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్
- అసత్య ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతానని హెచ్చరిక




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై17:** తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. ఢిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు

మిగతాది 2లో...

## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

### గచ్చిబౌలి పిఎస్ కేసు కొట్టివేత




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై17:** తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

# ఆమోదయోగ్యమే

### బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై17:** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.

మిగతాది 2లో...

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

- పునరుత్పాదక ఇంధనాలపై సహకారం
- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై17:** పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాల న్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. మిగతాది 2లో...

## హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు - హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ - ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు




2లో.

# విలన్లు అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

(మొదటి పేజి తరువాయి)

ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్

అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు

34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

(మొదటి పేజి తరువాయి)

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణ తో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

(మొదటి పేజీ తరువాయి)

సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

# బిసి ఆర్డినెన్స్‌ఆమోదయోగ్యమే

(మొదటి పేజి తరువాయి)

అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

# హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు**

**హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ**

**ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు**


**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై17:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) సంచలన ఆరోపణలు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అక్రమాల వెనుక వీరి హస్తముందని ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు.హెచ్‌సీఏ అక్రమాల్లో మరికొందరి పాత్ర ఉందని వారు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.బీఆర్ఎస్ హయాంలో పెద్దల అండదండలతో జగన్‌మోహన్ రావు హెచ్‌సీఏ ప్రెసిడెంట్ అయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రికెట్‌కు సంబంధం లేని రాజకీయ నేతల ప్రమేయంపై విచారణ చేయాలని సీఐడీని టీసీఏ అధికారులు కోరారు.హెచ్‌సీఏ అక్రమాల వ్యవహారంపై సీఐడీతో పాటు ఈడీకి కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. మనీలాండరింగ్ కోణం ఉందని విచారణ జరపాలని టీసీఏ ఫిర్యాదులో తెలిపింది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాలపై పూర్తి వివరాలు అందజేయాలని సీఐడీనీ ఈడీ కోరింది.

# నాటో ద్వంద్వ ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోకపోతే ఈ ఆంక్షలు విధిస్తామని ఆయన తెలిపారు. ఈ హెచ్చరికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై కఠిన సుంకాలు విధిస్తామని చేసిన వ్యాఖ్యలకు అనుగు ణంగా ఉన్నాయి.భారత్, రష్యా నుంచి డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేస్తూ, దేశీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడంతో పాటు, ఆర్థిక వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. భారత్ 80 శాతం చమురు మరియు 50 శాతం సహజవాయువు దిగుమతులపై ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌కు ఇంధన భద్రత కీలకం. అయితే, నాటో సభ్య దేశాలైన టర్కీ, హంగరీ, స్లోవాకియా వంటి దేశాలు కూడా రష్యా నుంచి ఇంధన దిగుమతులు చేస్తున్నాయని, వీటిపై నాటో మౌనంగా ఉంటోందని భారత్ గుర్తు చేసింది. ఈ ద్వంద్వ ప్రమాణాలపై జైస్వాల్ ప్రత్యేకంగా హెచ్చరించారు. కేంద్ర ఇంధన మంత్రి హర్దీప్ సింగ్ పురీ గతంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ చమురు ధరలు స్థిరంగా ఉన్నాయని, లేకపోతే బ్యారెల్‌కు 120-130 డాలర్లకు చేరేవని వెల్లడించారు. ఈ సందర్భంగా, భారత్ తన ఇంధన వనరుల విషయంలో జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేసింది


# సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై17:** డా అంబేద్కర్ తెలంగాణ సచివాల యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్య ంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాల యం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివా లయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొన సాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శ నలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసి యేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్యా, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై17:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన పాపాల కారణంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలంటూ జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయనకు లేఖ రాశారు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించారు. ఈ లేఖపై బండి సంజ య్ స్పందిస్తూ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుం బం, సిబ్బం ది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించా రు. పడక గదిలో దంపతుల మాటలను కూడా ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారని మండిపడ్డారు. తనకు తెలిసిన, తన వద్ద ఉన్న సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని ఆయన అన్నారు.

## ప్రజల గళాన్ని ప్రతిధ్వనించే పత్రిక

# తొలి అక్షరం

- తొలి అక్షరం పత్రికకు అభినందనలు
- మూడు భాషల్లో పత్రికకు ఆమోదంపై ఎమ్మెల్యే ప్రశంసలు
- ఎమ్మెల్యేనీ మర్యాదపూర్వకంగా కలిసిన సాంబ పస్తం
- పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),జూలై17:** తొలి అక్షరం పత్రిక కేవలం వార్తలను అందించడమే కాకుండా సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడంలో ప్రజల గళాన్ని వినిపించడంలో కూడా క్రియాశీలకంగా ఉందని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పేర్కొన్నారు.ప్రముఖ పత్రిక "తొలి అక్షరం" రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా (ఆర్ఎన్ఐ) నుండి మూడు భాషల్లో ప్రచురణకు ఆమోదం పొందిన సందర్భంగా తొలి అక్షరం ఉమ్మడి రాష్ట్ర బ్యూరో, తొర్రూరు ప్రతినిధి సాంబ పస్తం గురువారం స్థానిక పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ లు ఇచ్చారు. **ఈ ఆత్మీయ సమావేశంలో తొలి అక్షరం పత్రిక** ఉమ్మడి రాష్ట్ర బ్యూరో సాంబ పస్తం కి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో మీడియా పాత్రపై క్లుప్తంగా చర్చించుకున్నారు.ఈ సందర్భంగా "తొలి అక్షరం" ప్రతినిధులు ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.పత్రిక సాధించిన ఈ ఘనతపై ఎమ్మెల్యే మాట్లాడుతూ... "తొలి అక్షరం" బృందాన్ని అభినందించారు.ఒక ప్రాంతీయ పత్రిక మూడు విభిన్న భాషల్లో ఆర్ఎన్ఐ ఆమోదం పొందడం అనేది చాలా గొప్ప విషయమని ఆమె కొనియాడారు.ఇది 'తొలి అక్షరం' పత్రిక అంకితభావాన్ని,విస్తృత దృక్పథాన్ని స్పష్టం చేస్తుంది అని అన్నారు.సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో వారు చూపుతున్న నిబద్ధత నిజంగా ప్రశంసనీయం" అని ఎమ్మెల్యే అన్నారు."తొలి అక్షరం" పత్రిక ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా గొప్పది. ప్రజలకు సరైన, నిష్పక్షపాత సమాచారాన్ని అందించడం ద్వారా పత్రికలు సమాజ వికాసానికి తోడ్పడతాయి అని అన్నారు. 'తొలి అక్షరం' ఈ విషయంలో ఎప్పుడూ ముందుంటుంది అని ఎమ్మెల్యే ప్రశంసించారు.పత్రిక సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూ "గ్రామీణ ప్రాంతాల సమస్యలు, పేదల కష్టాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అనేక విషయాలను 'తొలి అక్షరం' పత్రిక ప్రజల్లోకి తీసుకెళ్తోంది అని ఇది నిజంగా అభినందనీయం" అని అన్నారు.ఈ సందర్భంగా "తొలి అక్షరం" పత్రిక భవిష్యత్తు ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. "మూడు భాషల్లో ఆమోదం లభించడం ద్వారా 'తొలి అక్షరం' తన పరిధిని మరింత విస్తరించుకోగలదని నేను విశ్వసిస్తున్నాను అని అన్నారు.ఈ విజయం పత్రికకు మరింత ప్రోత్సాహాన్ని అందించి, ఉన్నత స్థాయికి ఎదుగుతుందని ఆశిస్తున్నాను" అని ఎమ్మెల్యే తన ప్రసంగాన్ని ముగించారు."తొలి అక్షరం" ఉమ్మడి రాష్ట్ర బ్యూరో సాంబ పస్తం ఎమ్మెల్యేకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఆమోదం పత్రికకు మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలకు మరింత నాణ్యమైన సమాచారాన్ని అందించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమరాజ శేఖర్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు






**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** షాద్ నగర్ పట్టణంలోని విష్ణువర్ధన్ రెడ్డి గ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విష్ణువర్ధన్ రెడ్డి కి షాలువాలతో, బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, పసుల నర్సింహా యాదవ్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, వివిధ మండలాల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, ఎదిర రాజు, అత్తాపురం మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, బలవంత్ రెడ్డి, చెట్ల వెంకటేష్, మిద్దె గణేష్, ఋషికేష్, బాల్ రెడ్డి, కుడుముల బాలరాజ్, బోయ అశోక్, రంగన్న గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, ఇస్నాతి గంగాదర్, అనెమోని కృష్ణ యాదవ్ వివిధ మండలాల నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవార్డులు

- ప్రపంచ జనాభా దినోత్సవం అవార్డులు అందచేసిన డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి
- డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలలో, షాద్ నగర్ డివిజన్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారి వారి యొక్క విధులలో రెగ్యులర్గా పనిచేస్తూ, వారికి కేటాయించిన టార్గెట్ ను వారు సాధించి, మంచి గా పనిచేసిన ఒక్కొక్క క్యాడర్లో ఒక్కరికి ఎన్నిక చేసి వారికి ఉత్తమ అవార్డుల అందజేశారు. షాద్నగర్ డివిజన్లో ఉత్తమ వార్డులు అందుకున్న వైద్యాధికారి డాక్టర్ నికిత కేశంపేట పి.హెచ్ సి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగేశ్ పి.హెచ్. సి కొత్తూర్., బెస్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ గా జె .శ్రీనివాసులు షాద్ నగర్ డివిజన్, బెస్ట్ పి హెచ్ ఎన్ లుదియా కొందుర్గు పి హెచ్ సి, బెస్ట్ హెల్త్ సూపర్వైజర్ గా చంద్రకళ చించోడు పి హెచ్ సి, ఫార్మసిస్టుగా రాజశేఖర్ నందిగామ పి.హెచ్.సి. బెస్ట్ స్టాఫ్ నర్స్ సునీత బూర్గుల పి.హెచ్.సి., బెస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ వెంకట ముని పిహెచ్సి బూర్గుల, బెస్ట్ ఏఎన్ఎం స్వప్న పి.పి యూనిట్ షాద్ నగర్ మరియు బెస్ట్ ఆశ రాధిక నందిగామ పి.హెచ్.సి. అవార్డులు అందుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి!

- హాజరైన అసెంబ్లీ ఇన్చార్జి బాబయ్య, నేతలు దేపల్లి అశోక్ గౌడ్, కక్కునూరు వెంకటేశ్వర్ గుప్తా, చెల్లి మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల డిప్యూటేషన్‌ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని భారతీయ జనతా పార్టీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ అందె బాబయ్య డిమాండ్ చేశారు. షాద్‌నగర్ పట్టణంలోని ఏ.బీ. కాంప్లెక్స్‌లో గురువారం నిర్వహించిన బీజేపీ ప్రెస్ మీట్‌లో బిజెపి నేతలు బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్, కక్కునూరు వెంకటేశ్వర్ గుప్తా, చెల్లి మహేందర్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అంతే బాబయ్య మాట్లాడుతూ... జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న కారణంతో ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని అందె బాబయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని గుర్తుచేసిన బాబయ్య ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని పాఠశాలల్లో బోధన సౌకర్యాలను పెంచి, కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, డిప్యూటేషన్ చర్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. అదేవిధంగా దేపల్లి అశోక్ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో డిప్యూటేషన్ ప్రక్రియను తక్షణమే నిలిపివేసి, ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కక్కునూరి వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా జిల్లా పరిషత్ పాఠశాలల్లో డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను పంపే ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని, పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరో నేత చెంది మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన, సమర్థులైన ఉపాధ్యాయులు ఉంటారని, వారు మంచి విద్యను బోధిస్తారని అన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం కృషి చేయాలని, డిప్యూటేషన్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ పటేల్, ప్రధాన కార్యదర్శి నరసింహులు, కేశంపేట ప్రధాన కార్యదర్శి పద్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ బోనాలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో వెలిసినటువంటి కట్టమైసమ్మ ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ పాల్గొన్నారు . కట్ట పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని దాతల సాయంతో నిర్మించిన అన్నదాత సత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ స్థానిక మాజీ కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యులు దాతల సాయంతో నిర్మించినటువంటి అన్నదాత సత్రాన్ని ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా అనిపిస్తుంది. భవిష్యత్తులో ఈ గుడి కి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో మహిళలు పిల్లలు ఆటపాటలతో పోతురాజుల విన్యాసాలతో బోనాల పండుగ నిర్వహించడం చాలా సంతోషంగా ఉత్సాహంగా ఈ పండుగ నిర్వహించుకోవడం అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నలమోని శ్రీధర్ ముదిరాజ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు నలమోనీ బిక్షపతి ముదిరాజ్, ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు నడికుడ యాదగిరి యాదవ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి జంగరాజు ముదిరాజ్ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రోమియో రమేష్, ప్రచార కార్యదర్శి సురేష్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ సిద్దోటం బీరయ్య తులసి రామ్ నాయక్ రాథోడ్, నరసింహులు యాదవ్ మహమ్మద్ అలీ నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుపాకుల శేఖర్ ముదిరాజ్,అందే మోహన్ ముదిరాజ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్, శ్రీనివాస్,సీసీ కెమెరాల శ్రీనివాస్, కుమ్మరి బాలరాజ్ ఆటో కుమార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పర్యటన



**తొలి అక్షరం/కాజీపేట జులై17:** కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గురువారం పరిశీలించారు. సికింద్రాబాద్ డివిజన్ లోని డివిజనల్ రైల్వే మేనేజర్ భరత్ కుమార్ జైన్ మరియు ఇతర ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ కాజీపేటలో నూతన రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం జరుగుతున్న నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత అధికారులు పనుల పురోగతిపై సమగ్ర నివేదికను ఆయనకు వివరించారు. ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసేలా పనులను మరింత యుగవంతంగా కొనసాగించాలని జనరల్ మేనేజర్ డివిజన్ అధికారులకు సూచించారు. అనంతరం నిర్మాణ స్థలంలో భద్రత అంశాలను కూడా పరిశీలిస్తూ అన్ని భద్రతా మార్గదర్శకాలు మరియు విధానాలు తప్పకుండా పాటించేలా సూపర్వైజర్లు మరియు అధికారులు నిర్ధారించుకోవాలని తెలియజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో సంభాషిస్తూ దక్షిణ మధ్య రైల్వే చేపడుతున్న అభివృద్ధి ప్రణాళికను వారికి వివరించిన తర్వాత కాకతీయ రన్నింగ్ రూమును తనిఖీ చేసి సిబ్బందికి అందుతున్న సౌకర్యాల గురించి లోకో పైలట్లతో సంభాషించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయన మొక్కను నాటారు. అలాగే కాజీపేట రైల్వే స్టేషన్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన ప్రయాణికుల సౌకర్యాలను సమీక్షించారు. ఇదిలా ఉండగా కాజీపేటలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసి ఈ ప్రాంతానికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికకు సంబంధించిన వినతి పత్రాన్ని అందించారు. ఈ తనిఖీ సమయంలో జనరల్ మేనేజర్ వివిధ ప్రజాప్రతినిధుల నుండి వినతి పత్రాలను స్వీకరించారు.



# ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు

- నిర్వహించిన వ్యవసాయ సహాయ సంచాలకులు మరిపెడ డివిజన్ విజయచంద్ర



తొలి అక్షరం/దంతాలపల్లి జులై 17: గురువారం రోజు దంతాలపల్లి మండల వ్యవసాయ అధికారి వాహిని ఆధ్వర్యంలో దంతాలపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మరిపెడ డివిజన్ విజయచంద్ర ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా వారు ఫర్టిలైజర్ షాపు యజమానులకు తగు సూచనలు తెలియపర్చారు.ఫర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్ లను మెయింటెన్ చేసి, ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం జరపాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



తొలి అక్షరం/నెక్కొండ జూలై 17: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ గంధం రాజు,గంధం సుధాకర్ ల సోదరుడు గంధం మహేందర్ కూతురి శారి ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కెవి సుబ్బారెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అన్వర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్టు నరసింహారెడ్డి, తదితరులు చిన్నారిని ఆశీర్వదించారు.

# రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్‌కు సెలెక్ట్ అయిన ఆర్డీఎఫ్ విద్యార్థి



తొలి అక్షరం/నెక్కొండ జూలై 17:వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలో గల ఆర్డిఎఫ్ రెడ్లవాడ హై స్కూల్ కు చెందిన భూక్య మోక్షిత్ 4వ ,తరగతి విద్యార్థి ఈనెల 3న హకీంపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్లో మంచి ప్రతిభను కనబరిచి సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .చేరాలు , ఆర్డిఎఫ్ జనరల్ సెక్రటరీ, కిరణ్ ,ఇన్చార్జులు రవి, రాజు, మరియు పిఈటి నాగేశ్వర్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# ఆలేరులో బస్సు నడిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బైపాస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బస్సు నడిపారు.ఆలేరు మండలంలో పలు గ్రామ ప్రజల కోరిక మేరకు కూకట్ పల్లి డిపోకు చెందిన ఆర్ టి సి బస్ ను జగద్గిరిగుట్ట నుండి ఆలేరు, బహుద్దూర్ పేట, మంతపురి, దిలావర్ పూర్, ఇక్కుర్తి, శర్భనాపురం, మటూర్, అమ్మనబోల్, గోలనుకొండ మీదుగా జీడికల్ వరకు ఏర్పాటు చేశారు. దీంతో బస్సు నడిపి ఆ రూట్ లో సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేహార్ హరి,సీఐ శ్రీలత, ఎడిసి సూరిబాబు, పాల్గొన్నారు.

# నర్సంపేట డిపో మేనేజర్‌కి వినతి పత్రం

- నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి
- రాణా ప్రతాప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి



తొలి అక్షరం/నర్సంపేట జూలై 17: నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని దుగ్గొండి మండలం లక్నేపెల్లి నుండి తిమ్మంపేట, మహ్మదాపురం మీదుగా దుగ్గొండికి వెళ్ళడానికి,గిర్నిబావి నుండి నందిగామ వరకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నా విషయం తెలుసుకొని,ఆ గ్రామాలకు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ కి వినతి పత్రం అందచేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా.రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాపాలన అంటూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అని చెప్పి అధికారంలోకి వచ్చి గ్రామాలకు అస్సలు బస్సు సౌకర్యమే కల్పించలేదు,ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు మహిళలకు ఇబ్బంది కలగకుండా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు..ఈ సమస్య వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం,ప్రజా సమస్యలపైన భారతీయ జనతా పార్టీ తరుపున కొట్లాడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, ఓ బి సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,జిల్లాఎస్సీ మోర్చా కన్వీనర్ కునమ్మల్లా పృథ్వీ,శీలం సత్యనారాయణ, కుంభం కోమల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, దుగ్గొండి మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి ,కొండపాక మధు,జిల్లా నాయకులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,నియోజకవర్గ నాయకులు,పట్టణ,మండల ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడికి సన్మానం



తొలిఅక్షరం/నర్సంపేట జూలై 17: చెన్నారావుపేట మండల బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడిని మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ ఆధ్వర్యంలో స్వగృహంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మాట్లాడుతూ.. తన నమ్మకంతో మండల అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన నర్సంపేట ముద్దుబిడ్డ, అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి సహకరించిన మండల నాయకులకు మాజీ ప్రజా ప్రతినిధులకు,కార్యకర్తలకు, నాయకులకు,నన్ను అభిమానించే వాళ్లకి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే మండలంలో పార్టీ బలోపేథానికి కృషి చేస్థానానీ, రానున్న స్థానిక ఎన్నికల్లో మన బీఆర్ఎస్ పార్టీ విజయం దిశగా అందరూ పనిచేయాలి,గ్రామ గ్రామన గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్,అమ్మ రాజేష్,మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,మండల నాయకులు సాయిలు,బోడ రవి నాయక్,ముఖ్య నాయకులు,తదితరులుపాల్గొన్నారు

# కక్కిరేణి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టుల బహుకరణ



తొలి అక్షరం/రామన్నపేట జూలై 17: రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఈ రోజు గ్రామ వాస్తవ్యులు కీ,,శే,, కారంపూడి అనసూయమ్మ సీతారామానుజచార్యులు జ్ఞాపకార్థంగా వారి కుమారుడు , కోడలు కారంపూడి గాయత్రీ కృష్ణమాచార్యులు సహకారంతో 110 మంది విద్యార్థులకు టై , బెల్టులు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లో భాగంగా ఉడుత భక్తిగా నాకు తోచిన సహాయాన్ని నిరంతరం గ్రామంలో చేస్తూ పుట్టిన ఊరులో చదువుకున్నా మన ఊరి బడిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని , నాతోటి మిత్రుల సహాయంతో కూడ పాఠశాలలో ఉన్న వరండలకి గ్రిల్స్ ఏర్పాటు చేయుటకు తనవంతు కృషి చేస్తానని తెలిపారుఅలాగే .. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ మాట్లాడుతూ పాఠశాలకు అనునిత్యం సహాయ సహకారాలు అందించిన దాతకు ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు కలిసి చిరు సత్కారం తీయడం జరిగింది... పాఠశాలకు సహకరిస్తున్న దాతలకు మరొక సారి కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా కొన్ని మౌలిక సమస్యలు తీర్చుకొనుటకు గ్రామంలోని దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ పిట్ట రాం రెడ్డి , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చిల్ల ప్రేమలతమురళీకృష్ణ, ఉపాధ్యాయలు జి గణేష్, పి.గోపాల్ రెడ్డి , స్వర్ణలత , ప్రశాంతి ,సామాజిక కార్యకర్త వేముల సైదులు , కన్నెబోయిన యాదయ్య , అంకిరెడ్డి నరసింహ,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి నెమరుగోమ్ములు యతి రాజారావు 95వ జయంతి వేడుకలు



పెద్దవంగర జులై 17(తొలి అక్షరం) : మాజీ మంత్రివర్యులు శ్రీ నెమరుగొమ్ముల యతి రాజారావు గారి 95వ జయంతి సందర్భంగా వడ్డే కొత్తపల్లి గ్రామంలోని తన విగ్రహానికి పూలమాల వేసి పండ్లు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం యతీరాజారావు కుటుంబ సభ్యులు కుమారులు మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మాజీ సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు నెమరుగొమ్ముల ప్రదీప్ రావు గారి సమక్షం లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మరియు ఇతర పార్టీల నాయకులు ముత్తినేని శ్రీనివాస్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి,చిలసాని మల్లేష్, ఎర్రగోల్ల రమేష్, బొల్లు వెంకన్న, దండుగల ఎల్లయ్య, కేశబోయన మాధవి, దంతాలపల్లి జనార్ధన్, చట్టు యాకన్న, పల్లె కొమురమళ్ళు, షేక్ సైదులు, సాయిని వెంకన్న,శ్రీరామ్ రవీందర్, గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు, మేకల రమేష్, తంగళ్ళ పెల్లి కిరణ్ చారి, గంగాధరి సుధాకర్, వెలమ బీరన్న, ఉమ్మనబోయిన సంపత్ కుమార్, గొట్టిముక్కల జోష్, మారుతి మధు, కేశబోయిన అజయ్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు

- నూతనంగా మండల ప్రధాన కార్యదర్శి గా నియమించబడ్డ కుసుమ చెన్నకేశవుల
- మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను



తొలి అక్షరం/నెక్కొండ జూలై 17: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి గా నియమించబడ్డ కుసుమ చెన్నకేశవులు, మండల ఉపాధ్యక్షులుగా గరికపాటి హనుమంతరావు, పోలిశెట్టి భాను, మండల కోశాధికారిగా కెవి సుబ్బారెడ్డి, తమ నియామకానికి సహకరించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామలయ కమిటీ చైర్మన్ కొమ్మ రెడ్డిసుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల నాయకులు చల్లా పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి రామారపు రాము, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్,బానోత్ శ్రీకాంత్,అమీన్పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల్ల సుధాకర్,నెలకుర్తి సాంబశివరావు, గుర్రం నరసింహ రావు,మంధ యకయ్య, మునుకుంట్ల నగేష్ డెక్క పెద్ద యాకయ్య ముసిపట్ల ఐలయ్య లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక






తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024 మార్చి నెల మొదటి తేదీ నుంచి 2025 ఏప్రిల్ చివరి తేదీ వరకు మొత్తం ఖర్చు 4 కోట్ల 32 లక్షల రూపాయలకు తనిఖీ నిర్వహించడం జరిగింది. అందుకుగాను 15004 రూపాయలకు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అందులో కూలీలా వేతనాలు మరియు మెటీరియల్ ఖర్చులతో కలిసి కూలీలా వేతనాలకు సంబంధించి అందినవా, పనులకు సంబంధించిన వివరాలను పనిప్రదేశానికీ వెళ్లి పనులను కొలతలు వేసి ఉపాధి సిబ్బంది నిర్వహించిన ఎంబిలో నమోదు చేసిన దానికి ప్రత్యేకంగా చూసి కొలతలు వేసింది సరిపోయిందా లేదా అని సరిచూడటం జరుగుతుంది. తేడాలు, సమస్యలు కూలీలా నుంచి వచ్చిన గ్రామ సభలో పరిష్కరించుకోవాలి అలా కాకుండా ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావేదికలో ప్రిసైడింగ్ అధికారికీ సరైన ఆధారాలను చూపించి పరిష్కరించుకోవడం జరుగుతుంది. కానీచో పై అధికారులు తీసుకునే చర్యలకు కట్టుబడి ఉండాలి.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీఓ గుర్రం సురేష్ , జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి , ఎంపిడిఓ జె రాములు నాయక్,విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, ఎస్ఆర్పీ నర్సయ్య, ఏపీఓ బి రమేష్, ఈసీ ఎస్ శ్రీనివాస్,టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు,డిఆర్పీలు, విఎస్ఎలు, ఉపాధి హామీ ఏఫ్ఏలు,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా ఇంటి ప్రహరీ గోడ చుట్టూ కోతులు రాకుండా అమర్చిన కరెంట్ ఫెన్సింగ్ తగిలి వ్యక్తి మృతి



**తొలిఅక్షరం/ములుగు జూలై 17:** నిర్లక్ష్యంగా ఇంటి ప్రహరీ గోడ చుట్టూ కోతులు రాకుండా అమర్చిన కరెంట్ ఫెన్సింగ్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన ములుగు జిల్లా ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్లో గురువారం ఉదయం చోటుచేసుకుంది . దీనికి సంబంధించి ములుగు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గురువారం ఉదయం ఉదయం 9:00 గంటలకు మృతుడు ములుగు మండలం ఇంచల గ్రామానికి చెందిన చింతల రవి ఐలయ్య 45 కులం:ముదిరాజ్, వృత్తి: మేస్త్రి, తన తో పాటు పనివారిని తీసుకొని జంగాలపల్లి క్రాస్ రోడ్ కు చెందిన గ్రామానికి చెందిన బుర్ర సమ్మయ్య హనుమయ్య ఇల్లు నిర్మించడానికి వెళ్లి పని చేస్తుండగా బుర్ర సమ్మయ్య ఇల్లు ప్రక్కన ఇల్లు గల గౌస్ రసూల్ ఖాన్ అను వ్యక్తి గత 15 రోజుల క్రితం నుండి కోతులు ఇంటిలోకి రాకుండా ఉండేందుకు తన ఇంటి ప్రహరీ గోడ చుట్టూ బైండింగ్ వైరు అమర్చి దానికి ఎలక్ట్రిక్ కనెక్షన్ ఇచ్చాడు, ఈరోజు ఉదయం మృతుడు అయినా చింతల రవి, బుర్ర సమ్మయ్య ఇంటికి పనిచేయడానికి వచ్చి ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ గమనించకుండా చేయి తగిలేసరికి కరెంట్ షాక్ కొట్టి చింతల రవి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, కావున మృతుని భార్య చింతల లక్ష్మి రవి గారు ఇచ్చిన పిర్యాదు మేరకు ప్రాణాపాయమని తెలిసికూడా ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ అమర్చిన % గౌస్ మరియు అతని భార్య నస్రిన్, ఇట్టి విషయం తెలిసి కూడా తమ ఇంటికి పని చేయడానికి వచ్చిన వారికీ చెప్పకుండా మరణానికి కారణం అయిన ఇంటి యజమాని బుర్ర సమ్మయ్య,అతని భార్య వనమాల, కొడుకులు రమేష్, సురేష్, నరేష్ మొత్తం 7గురు వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాట్లాడుతూ ములుగు ఎస్సై వెంకటేశ్వర రావు గారు మాట్లాడుతూ మండలం లోని ప్రజలు ఎవ్వరు కూడా ఈవిధంగా ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ అమర్చి అమాయకుల మరణానికి కారణం కావొద్దు అలా ఎలక్ట్రిక్ పెన్సింగ్ పెట్టిన వారిని అది తెలిసి కూడా సమాచారం ఇవ్వని వారి పై కూడా కేస్ నమోదు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుంది అని హెచ్చరించడం జరిగింది.

# జర్నలిస్ట్ యూసుఫ్ కూతురిని పరామర్శించిన టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన ఎ బి న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. యూసుఫ్ కుమార్తె సనా అంజుమ్ కు ఇటీవల అపెండెక్స్ ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా గురువారం ఆయన స్వగృహానికి వెళ్లి, పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టి జె యు రాజపేట మండల ఉపాధ్యక్షుడు పెంట సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి తిరుణహరి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ నబి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్
- షాద్ నగర్ పట్టణంలోని రతన్ కాలనీ, నెహ్రూ నగర్, పటేల్ రోడ్, చటాన్ పల్లి, ముదిరాజ్ సంఘం మైసమ్మ బోనాల పండుగలో పాల్గొన్న రవీందర్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని, అప్పుడే ఆ అమ్మవారి దయ అందరిపై ఉంటుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని రతన్ కాలనీ, నెహ్రూ నగర్, పటేల్ రోడ్, చటాన్ పల్లి, ముదిరాజ్ కాలనీలలో నిర్వహిస్తున్న మైసమ్మ బోనాల పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైసమ్మ తల్లి ఆలయాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు శాంతియుతంగా బోనాల పండుగ జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, పీఎసీఎస్ వైస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, జి.టి. శ్రీనివాస్, యుగంధర్, బచ్చలి నరసింహా, కానుగు అనంతయ్య, పాలమాకుల చెన్నయ్య, శ్రీనివాస్ గౌడ్, నాయకులు లక్ష్మణ్ నాయక్, వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, యాదయ్య గౌడ్, ఒగ్గు కిషోర్, చందు నాయక్, చంద్రశేఖర్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), అందె జంగరాజ్, అంచ రాజు, అశోక్ యాదవ్, గోపాల్, జమాల్ ఖాన్, గుండు అశోక్, కొండ మల్లేష్, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, నరేందర్, రాజు, బాబా ఘోరీ, బల్లు, కావలి భాస్కర్, చీపిరి సాయి, పవన్ సింగ్, మెహరాజ్, నవీన్ పులిజాల, గణేష్ గౌడ్, సిద్దు, శ్రీకాంత్, నవీన్ దుమ్మని, రాజశేఖర్, చందర్, సంతోష్ నాయక్, నార్ల శ్రీనివాస్, మహేష్, పరుశురాం నాయక్, రాజేష్ నాయక్, తేజ యాదవ్, పవన్, సాయితేజ, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బస్సు కల్పించాలని ధర్నా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో గురువారం రోజున తెలంగాణలో బిసి, ఎస్సి, ఎస్టి రైట్స్ మరియు రాజ్యాధికార సాధన జెఏసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బిసి,ఎస్సి,ఎస్టి రైట్స్ మరియు రాజ్యాధికార సాధన జెఏసి, ధర్మ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో స్థానిక ప్రిన్స్ కార్నర్ సమీపంలోని రైతుబజార్ ముందు ధర్నా నిర్వహించారు. దాదాపు 30 నిమిషాల పాటు ట్రాఫిక్ స్పంబించింది. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిలో 90 శాతం మంది విద్యార్థులు తాము చదువుతున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నారన్నారు. కాబట్టి ప్రతీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి విద్యార్థులను స్కూలుకు తీసువెళ్లాలని అన్నారు. దీని ద్వారా వారి సమయం, శక్తి వృధా కాకుండా ఉంటుందని, చదువుపై మరింత శ్రద్ధ పెట్టడం వల్ల ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ఈ విషయంపై ఎంఆర్ కలెక్టర్లకు ఎన్ని వినతులు ఇచ్చినా పట్టించుకోకపోవడంతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికీ పట్టించుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నల్ల నరేందర్ మహారాజ్, బిసి, ఎస్సి,ఎస్టి రైట్స్ మరియు రాజ్యాధికార సాధన జెఏసి నాయకులు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు అశోక్ యాదవ్, లింగస్వామి, వెంకటేశ్, శ్రీకాంత్, అశోక్, నరేందర్, నరేష్, సంజీవ, నగేష్, ఉపేందర్, ప్రకాష్ పాల్గొన్నారు.

# వార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

- వనమహోత్సవంలో భాగంగా వార్డు కార్యాలయంలో మొక్కలు నాటిన విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో కమిషనర్ మరియు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచన మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఆరవ వార్డులో వార్డు కార్యాలయమును ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రారంభించినారు. మరియు వన మహోత్సవంలో భాగంగా ఈవార్డు కార్యాలయంలో ఎమ్మెల్యేచే మొక్కలు నాటనైనది. అదేవిధంగా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి బట్టలు, సబ్బులు, నూనె, ఇతర వస్తువులను ఎమ్మెల్యేచే పంపిణీ చేయనైనది.వార్డుకు సంబంధించిన పరిపాలన కార్యక్రమాలు వార్డ్ ఆఫీస్ నుండి జరిగేటట్టుగా ప్రజల అవసరాల నిమిత్తం ప్రజలు మున్సిపల్ ఆఫీస్ కు వెళ్లాల్సిన పని లేకుండా వార్డ్ ఆఫీసులోనే వార్డ్ ఆఫీసర్లు సమస్యలను పరిష్కారం చేయవలసిందిగా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ)మరియు స్పెషల్ ఆఫీసర్ ఎ.భాస్కర్ రావు తెలిపియున్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు ఆరవ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయనైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్, బి. జగన్ మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్, ఈ వెంకటేష్, యస్ స్వామి,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నర్సింహులు, వార్డ్ ఆఫీసర్ ఎం లావణ్య, వార్డుకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమంలో పురపాలక సంఘం ఆలేర్ పరిపాలన అన్ని వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్, బిల్ అసిస్టెంట్స్ %ఌ% ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి




**తొలి అక్షరం/మిర్యాలగూడ,జులై 17:** వానకాలం సీజన్ ముంచికొచ్చిందని సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే దుక్కిలు దున్ని,నారుమల్లు వేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్లయితే ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని షెడ్యూలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు నాణ్యమైనవి అందుబాటులో ఉంచాలని సూచించారు. పంటలు సాగు చేసుకున్నందుకు అవసరమైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ చామల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి కొత్త రైల్వే లైన్ల మరియు ఇతర అభివృద్ధి గురించి చర్చించారు. రైల్వేల పూర్తి నిధులతో ఘట్కేసర్ నుండి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ విస్తరణ పనులను ప్రారంభించడానికి 100 కోట్ల తక్షణ ఆమోదంతో 412 కోట్ల రూపాయలు ఆమోదించినందుకు కేంద్ర రైల్వే మంత్రికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన తరుపున మరియు భువనగిరి పార్లమెంట్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పార్లమెంటులో ప్రశ్నించిండు విజయం సాధించిండు

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ చిత్ర పటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై17 :** దాదాపు గత 10 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఘట్కేసర్ నుండి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ సమస్యను పార్లమెంట్ లో కొట్లాడి మొత్తం 412 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వమే భరించే విధంగా ఒప్పించి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 100 కోట్లు మంజూరు చేపించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి గురువారం రోజు భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరాస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం చేయడం జరిగింది.

# షాద్ నగర్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

- సామాజిక కార్యకర్త నీల రవీందర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** బోనాలు అనేది భక్తులు అమ్మవారికి కృతజ్ఞతలు తెలిపే పండుగ. వారు తమ కోరికలు నెరవేరినందుకు, అలాగే తమను కష్టాల నుండి కాపాడినందుకు అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. అమ్మవారి పుట్టింటికి రాకఆషాఢ మాసంలో అమ్మవారు పుట్టింటికి వస్తారని నమ్మకం. కాబట్టి, భక్తులు ఈ సమయంలో అమ్మవారిని దర్శించుకుని, తమ కూతురు ఇంటికి వచ్చినట్లుగా భావించి బోనం సమర్పిస్తారు. క్షేమంగా ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ ప్రకృతిని శాంతింపజేసే, అలాగే కరువు, వరదలు, అంటువ్యాధుల నుండి తమను కాపాడమని అమ్మవారిని ప్రార్థించే ఒక పండుగ అని నమ్ముతారు. బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం, ఇది మాతృదేవికి నైవేద్యంగా సమర్పించే ఆహారం. పండుగ మొదటి మరియు చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు నైవేద్యంగా తయారుచేసిన బోనాలను (ఆహారాన్ని) తలపై పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్తారు. అమ్మవారికి బోనం సమర్పించిన తర్వాత, భక్తులు ఆ నైవేద్యాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులు, మరియు బంధువులతో పంచుకుంటారు. ఈ పండుగలో, స్త్రీలు సాంప్రదాయ దుస్తులు ధరించి, అమ్మవారికి భక్తితో పూజలు చేస్తారని ఒక ప్రకటనలో తెలియజేశారు బోనాల పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులని కలిసిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్




**తొలి అక్షరం/ మిర్యాలగూడ జూలై17:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని కలిసిన సందర్భంగా బీజేవైఎం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని అందరికీ రుణాలు ఇచ్చే విధంగా, గతంలో అప్లై చేసుకున్న వారి యొక్క అప్లికేషన్ ను ఎమ్మెస్ ఎం ఇ మంచి అప్రూవల్ ఇప్పించి, అన్ని నియోజకవర్గ కేంద్రాల వారిగా ప్రధానమంత్రి విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్లోని ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగింది.

## గ్రామీణ ప్రాంత రోడ్డు రహదారులకు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/శంషాబాద్, జూలై 17:** రంగా రెడ్డి శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామంలో 8కోట్ల 9లక్షల రూపాయలతో సి.ఆర్.ఆర్ నిధుల ద్వారా మంజూరైన పిల్లోనిగూడ నుంచి తిమ్మాపూర్ రైల్వే గేట్ మరియు నానాజీపూర్ కు బిటి రోడ్డు నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లతో కలిసిషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జడ్పీటీసీ తన్వీ రాజు, కొత్తూర్ మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కొత్తూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, నేతలు శేఖర్ రెడ్డి, ప్రభాకర్, దయానంద్,దర్శన్, అందే మోహన్ ముదిరాజ్, బాలశౌరి రెడ్డి, చంద్రరెడ్డి, శ్రవణ్ గౌడ్, కిరణ్ గౌడ్, విజయ్ పాల్ రెడ్డి, ఎమ్మె సత్తయ్య, సురేష్ గౌడ్,శివ శంకర్ గౌడ్, జగన్, రాందాస్ నాయక్, శ్రీహరి, కొమ్ము కృష్ణ, జంగ నర్సింహులు, కుమారస్వామి గౌడ్, నర్సింలు నవీన్, సాయి, యదయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం రోజు ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఆకస్మికంగా సోదాలు.సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు. ఓ ప్రైవేట్ ల్యాండ్ రిజిస్ట్రేషన్లో లావాదేవీల్లో కార్యాలయ సిబ్బంది మధ్య వివాదం తలెత్తినట్లు తెలుస్తోంది. కార్యాలయంలో పనిచేసే మరో సిబ్బంది సహకారంతో ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికీ చెందిన పోతగాని వినోదా సాయిలు గౌడ్ కుమారుడు పోతగాని మధు గౌడ్ లా నిశ్చితార్థ వేడుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పియస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ప్రజా గొంతు కావాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య






**తొలి అక్షరం/రామన్నపేట జూలై 17:** రామన్నపేట మండలంలో గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశం ఆనగంటి నగేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికిజల్లెల పెంటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల గ్రామాల్లో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని అధ్యయనం చేసి వారికి అండగా పోరాటం చేయాలని అన్నారు. ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ప్రజలను ఓటు సరుకుగా మార్చుకొని గద్దెనెక్కి ప్రభుత్వాలు ప్రజల్ని మోసగిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరల భారంతో మోయలేని ఖర్చులతో, చేసిన పనికి కనీస కూలీ అందక ప్రజల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందాన్నారు.నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తూ నిబద్ధతగా నిజాయితీగా పోరాడే సిపిఎం పార్టీ మాత్రమే ప్రజలకు ప్రత్యామ్నాయమని తెలిపారు. గత కాలం నుండి సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని ప్రతి సమస్యకు పోరాటమే మార్గం తప్ప వేరేది కాదని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య వైశాల్యాలు పెంచుతూ మత ఉన్మాద ధోరణితో గ్రామీణ ప్రాంతాల్లో ముందుకొస్తుందని బిజెపి విష బీజాన్ని నిలువరించేందుకు సిపిఎం కార్యకర్తలు మరింత కృషి చేయాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం గెలుపు కోసం కార్యదీక్షతో పనిచేయాలని, ప్రజల్లో సిపిఎం పట్ల అమితమైన నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, మూషం నరహరి, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గ్రామాల శాఖా కార్యదర్శులు కొమ్ము అంజమ్మ,జోగుల ధనలక్ష్మి, గంటెపాక శివకుమార్, కునూరు మల్లేశం,గోగు లింగస్వామి, గుండాల ప్రసాద్, శానకొండ వెంకటేశ్వర్లు, పావిరాల మత్స్యగిరి,గంగాదేవి మల్లేష్, దోమలపల్లి నరసింహ, ఆముద ఆంజనేయులు, గుణగంటి మల్లేశం, కంబాలపల్లి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖాన ప్రజలకు అందుబాటులో ఉండాలి

- దవాఖానకు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలి
- సిజేరియన్ ప్రోత్సహించవద్దు..
- పాయిజన్ కేసులకు ప్రత్యేక వసతులతో త్వరలో వైద్య సేవలు: ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్..





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 17:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ దవాఖానను ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆకస్మికంగా పర్యటించారు.వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడే వారి దగ్గరికి వెళ్లి,వారి సమస్యలు అడిగి తెలుసుకుని, పరామర్శించారు. హాస్పిటల్ లో వైద్య సేవల పై ఆరా..!తీశారు.మెడలో స్టేతస్కోప్ వేసి పలువురి కి వైద్య సేవలు అందించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ల తో రివ్యూ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు పేద,మధ్య తరగతి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.త్వరలో పాయిజన్ కేసులకు అధునాతన వైద్యం సేవలు అందించేందుకు స్పెషల్ డయాలసిస్ వార్డు ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా నెలకు ఒక్కసారి ప్రభుత్వ దవాఖాన ను ఎమ్మెల్యే సందర్శించడం పట్ల సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్గా నాథుల శ్రీనివాస్,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.వెంకట్ లకావత్, ఆర్ఎంఓ డా.జగదీశ్వర్, డాక్టర్లు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మైసమ్మ,పోచమ్మ బోనాలు


- తెలంగాణ సంస్కృతిలో భోనాలకు ఎంతో ప్రత్యేకత ఉంది: ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి
- షాద్ నగర్లోని పలు కాలనీలలో,చటాన్ పల్లి మరియు పుట్టవాణిగూడ లోమైసమ్మ,పోచమ్మ బోనాలు
- హాజరైన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 17:** తెలంగాణ సంస్కృతిలో భోనాలకు ఎంతో ప్రత్యేకత ఉందని గ్రామ దేవతల బోనాలను తరతరాలుగా ఎంతో వైభవంగా పల్లె పట్టణం అనే తేడా లేకుండా నిర్వహిస్తూవస్తు మన సంస్కృతిని మనమందరం భక్తి శ్రద్ధలతో పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాలని అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఎప్పుడూ ఉంటాయని అన్నారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ లోని నెహ్రూకాలనీ,భగత్ సింగ్ కాలనీ,చటాన్ పల్లి మరియు కేశంపేట మండలం పుట్టవానిగూడలలో ఘనంగా నిర్వహించిన పోచమ్మ,మైసమ్మ బోనాల కార్యక్రమాలలో పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,పుట్టవాని గూడ మాజీ సర్పంచ్ జగన్,పుట్టవాని గూడ మాజీ కో ఆప్షన్ మెంబెర్ రాజు నాయక్ మాజీ కౌన్సిలర్స్ శ్రీనివాస్ గౌడ్,నడికుడ సరిత యాదగిరి యాదవ్, మాజీ %రాజు% వైస్ చైర్మన్ పాండురంగ రెడ్డి,నాయకులు రఘునాథ్ యాదవ్,దినేష్ సాగర్ అడ్డు అజాజ్ , పాలమాకుల చెన్నయ్య,నందరం అశోక్, నల్లమోని బిక్షపతి, జంగ రాజు,సురేష్,శ్రీపాల్ రెడ్డి,శివ, వడ్డే యాదయ్య, నల్లమొని శంకర్, మురళి యాదవ్,రామ్ నగర్ లడ్డు, అంజయ్య,శ్రీధర్,నడికుడ సంతోష్,భరత్,శ్రీను,శివ,రాజు, మధు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష సమావేశం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 17:** గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,జడ్పీ సీఈవో పురుషోత్తం, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వేగం పెంచాలని ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇప్పటికే మంజూరు అయిన లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి నిర్మాణం దశలవారీగా బిల్లులు మంజూరు చేయుటకు సంబంధిత సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు,మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను తనిఖీ చేయాలని అవసరం ఉన్నచోట తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు, స్వయం సహాయక బృందాలలో ఉన్న మహిళల ఇందిరమ్మ లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకరించాలని సూచించారు,ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు,

# యువత సొంత వ్యాపారంలో రాణించాలి: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

- జెన్స్ మేన్స్ వెర్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, జూలై 17:** యువత సొంత వ్యాపారంలో రాణించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు ఈ సమాజంలో యువత సొంతంగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా ఎదగడానికి సొంత వ్యాపారమే సరైన మార్గమని యువత వాటిపై దృష్టి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ లోని కాలేజ్ రోడ్డులో సంతోష్ ఏర్పాటు చేసిన జెన్స్ మేన్స్ వెర్ షాప్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఫరుక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్, అభిలాష్, రాజు, రమేష్, సుధీర్,మధు,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ 6000లకు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

**● ఓటు కోసం మాట%ౌ% అధికారంలో వచ్చాక మౌనం? ● ఎన్పి ఆర్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద వికలాంగుల ధర్నా**







**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు నెలకు రూ.6000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన ఆ హామీ అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.ఎన్పి ఆర్డి రాష్ట్ర అధ్యక్షులు కురువునేల్లి వెంకట్. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ%ౌ% పెన్షన్ పెంపు మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం అంటూ హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా పరిపాలనాధికారి గారికి వినతిపత్రం అందజేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేంకట్ మాట్లాడుతూ%ౌ%కాంగ్రెస్ అధికారంలోకి వస్తే డిసెంబర్ 2023 నుంచే పెన్షన్ రూ.6000 ఇస్తామన్నారు. కానీ ఇప్పటి వరకు అమలు చేయలేదు. రాష్ట్రంలో 24.85 లక్షల మంది చేయూత దరఖాస్తులు చేశారు.ప్రభుత్వం డబ్బులేవంటూ పెండింగ్ పెన్షన్లను మంజూరు చేయడం లేదు. అదే సమయంలో పథకాల ప్రచారానికి కోట్లు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు.వికలాంగుల కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలని, మూసివేసిన టీసీపీసీ కేంద్రాలను మళ్లీ ప్రారంభించాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో లాగే%ౌ% స్థానిక సంస్థలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు.సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల కారణంగా అనేక మంది వికలాంగులవుతున్నారని, వారి పట్ల ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలన్నారు. 2016 RPD చట్టం ప్రకారం ఇందిరమ్మ ఇండ్లలో 25 శాతం అదనపు వాటా ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు వికలాంగుల చట్టాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగారెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, బుస్సు పాండు, మదునాల యాదయ్య, కసాల యాదయ్య, ప్రభాకర్, రజినిరాణి, యాదమ్మ, మహేష్ గౌడ్, ప్రశాంత్, భాస్కర్, నెహ్రూ, డప్పు రాజు, దశరథ, పూర్ణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు. జై స్వరాజ్ పార్టీ ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇంచార్జిగా మార్ల ఆంజనేయులు సమన్వయం వహించారు.

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో చేరికలు



**తొలి అక్షరం/నర్సింహులపేట జులై 17:** మండలం పడమటిగూడెం గ్రామంలో భూమిలేని నిరుపేదలు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీ నాయకుడు, "అఖిలభారత రైతు-కూలీ సంఘం" జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బండపల్లి వెంకటేశ్వర్లు పార్టీలోకి ఆహ్వానించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ నిరుపేదల అభ్యున్నతి కోసం పాటుపడుతుంది అన్నారు. ఈ నిరుపేదల్లో అధిక శాతం మంది చిరు వ్యాపారులు, గ్రామాల్లో తిరిగి అమ్ముకునే నిరుపేద వ్యాపారులు, అసంఘటిత రంగంలో ఉన్నారు , వీరికి సొంత ఇండ్లు లేవు ఇల్లు ఇళ్ల స్థలాలు లేవు. కొంతమంది ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని సుమారు 40 సంవత్సరాల నుండి జీవిస్తున్నారు. కానీ వారికి ఇళ్లస్థలం పట్టాలు ఇవ్వలేదు. వారి బతుకు కడుదుర్భరంగా బ్రతుకు తున్నారు. వారికి వర్షాకాలం వచ్చిందంటే విష పాములు పురుగులు తిరుగుతున్నాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకు వెళ్లదీస్తున్నారు.కావున వారికి తక్షణమే ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి,ఇల్లు కట్టించాలని వెంకటేశ్వర్లు అన్నారు. వీరిలో చాలామంది అసంఘటిత రంగం లో పనిచేస్తూ కుటుంబాల్ని పోషించుకుంటున్నారు. వారి జీవనోపాధికి గ్యారెంటీ లేదు. కావున ప్రభుత్వం, వారికి బ్యాంకులు తదితర ఆర్థిక పరపతి సంస్థల ద్వారా రుణ సౌకర్యం కల్పించి వారికి జీవనోపాదిచూపించాలి.అన్నారు. పార్టీలో చేరిన వారిలో భూతం భీమయ్య, భూతం జయమ్మ, తురపాటు భద్రమ్మ,బూతం శ్రీశైలం, మాధవి, ఎర్రయ్య, ఉప్పమ్మ ,చిన్న శ్రీశైలం, గౌరమ్మ, తూర్పాటి ఇసాక్ ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకుడు బిక్షపతి అలాగే సట్ల యాకయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు ఆకస్మిక తనిఖీ





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 17:** గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్ మండలం,కంబాలపల్లి గ్రామంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్, గ్రామపంచాయతీ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలను పరిశీలిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు, సబ్ సెంటర్ల వారీగా ప్రజల యొక్క ఆరోగ్య స్థితిగతుల రికార్డులను మైంటైన్ చేయాలని సూచించారు,పిఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్లో సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి డిజిటల్ తరగతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ బడుల్లో అత్యుత్తమ విద్య బోధనలు ప్రభుత్వం కల్పించిందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు అందరికీ క్షేత్రస్థాయిలో ప్రచారం ప్రచారం నిర్వహించాలన్నారు, తరగతి గదులలో పిల్లల విద్యా సామర్థ్యాలను అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు,డైట్ మెనూ ప్రకారం రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు, పాఠశాల ఆవరణంలో పక్కాగా సానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు, గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి క్రమం తప్పకుండా ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు,గ్రామంలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల,గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు,ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద మన్యం ప్రజలకు బట్టలు, విద్యార్థులకు పెన్నులు పెన్సిలు పంపిణీ

**● బనిశెట్టి విజయ వెంకటేష్‌లను అభినందించిన సువార్త నాయకులు పెద్దాడ యోహాను**



**తొలి అక్షరం/కేసముద్రం జూలై 17:** మహబూబాద్ జిల్లా కేసముద్రం కి చెందిన పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ ల ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతుండగా ఈనెల 16 తారీకు మన్యంలో మహా ఘనుడు సువార్త ప్రోగ్రామ్ ద్వారా యోహాన్ గారి ఆధ్వర్యంలో, తూర్పుగోదావరి జిల్లాలోని మన్యం ప్రాంతంలోని ట్రైబల్, రంపచోడవరం,మారేడు మిల్లి, మండలాలలోని బొద్దులూరు, డోల గండి, కంచర్లపాడు, దూకిసిడిగా, పొట్లవాల, బొజ్జల గొంది, కుట్రవాడ, గ్రామాలలోని నిరుపేద ప్రజలకు,విద్యార్థినీ విద్యార్థులకు, బట్టలు,టీషర్ట్స్,పెన్నులు,పెన్సిల్, పంపి చేయడం జరిగింది, నిరుపేదలకు సేవ సహాయ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని గత ఐదు సంవత్సరాలుగా మా ఈ ప్రాంతాలలో చేస్తున్న వీరి సహాయాన్ని బట్టి దేవుడు ఇంకా వీరిని దీవించాలని మన్యంలో మహాఘణుడు సువార్త నాయకులు పెద్దడ యుహన్ గారు హరి బృందం ఆనందం వ్యక్తం చేశారు, విజయ వెంకటేష్ లు మాట్లాడుతూ ఆ దేవుడి దీవెనలు ప్రజల ఆశీర్వాదాల ద్వారా రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా అనేక నిరుపేద ప్రజలు విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో బాల యేసు శైలేష్ సామ్యూల్ రవి సాగర్ స్టీఫెన్,రాజు,దివ్య జాన్,గ్రేసి, దెబ్బొరా, జ్యోతి, శ్రీజ, లక్ష్మి, తోపాటు ఇంకా 50 మంది పాల్గొన్నారు.

# నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**● మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఉన్న కూరగాయల,పండ్లు, మాంసాహారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 17:** మహబూబాబాద్ నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అందుకు తగు చర్యలు చేపట్టారు.మహబూబాబాద్ దిన దినా భివృద్ధిచెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్, నాన్వెజ్మార్కెట్లు అతి త్వరలో ప్రారంభించనున్నారు.ఆయా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మార్కెట్ నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**తొలి అక్షరం/నరసింహులపేట జులై 17:** మండలంలోని జయపురం గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మెడికేర్ హాస్పిటల్ తొర్రూర్ వారి సహకారంతో నిర్వహించారు ఆరోగ్యశిబిరంలో120 మందికి బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు కందునూరు సుకన్య గుగ్గిళ్ళ స్వర్ణలత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశు భ్రత పాటించవలెనని ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు పిహెచ్సి జయపురం డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలవికాస సేవలు ఎనలేనివని సీజనల్ వ్యాధులను ఉద్దేశించి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాలా బాగుందన్నారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నటువంటి బాలవికాస యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు మెడికే ర్ హాస్పిటల్ డాక్టర్ నరేష్ గారి బృందం రాధాకృష్ణ మేనేజ్మెంట్ కిరణ్ రాము శ్రీకాంత్ పి హెచ్ సి ఏ ఈ ఓ వెంకటేశ్వర్లు ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్లు, విలేజ్ లీడర్స్ గండి ఉపేంద్ర మంగమ్మ గ్రామ కారోబార్ శేఖర్, గ్రామప్రజలు పాల్గొన్నారు

# షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

**- ఎలికట్ట గ్రామ కంటెస్టెడ్ ఎంపీటీసీ, షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి అభినవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖశాంతులతో, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని, విద్యార్థులు విద్య లో విజయం సాధించాలని, నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగం సాధించాలని, మహిళా మణులు బోనాల పండుగ ఘనంగా జరుపుకొని ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, అష్టైశ్వ ర్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండా లని, బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జి. అభినవ్.

# కొత్తూరు కాశన్న కుంట చెరువుకు మహార్దశ

**- మెయింటెనెన్స్ ఫండ్ నుండి 48 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు కాశన్నకుంటకు మహర్దశ లభించనుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. గురువారం చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకర్ స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య తదితరులతో కలిసి కాశన్న కుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు సుందరీకరణ పనులను అధికారులతో కలసి ప్రారంభించారుఅధికారులు, ఏఈ రవీందర్ రెడ్డి, డీఈ ప్రతిమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ లావణ్య, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, కొత్తూరు నర్సింలు, ఎస్సీ సెల్ సురేందర్, అందే మోహన్, , ఎంపీటీసీ శ్రీశైలం,రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, అంబటి ప్రభాకర్, కావలి కృష్ణ, లింగారెడ్డిగూడెం అశోక్, ముబారక్, సీతారాం, ప్రేమ్ నాయక్, అంబటి అంజి యాదవ్, మార్గం రాజేష్,కిట్టు, రాణా ప్రతాప్, శివ, అనిల్, శ్రీహరి,పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అన్ని డివిజన్‌లు అభివృద్ధి చేస్తాం

**- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/కాజీపేట జులై 17:** కాజీపేటలోని 47 వ డివిజన్ భవాని నగర్ లో 30 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని పార్టీలకు అతీతంగా అన్ని డివిజన్లో నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాపతినిధులు విష్ణువర్ధన్ రెడ్డి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి,డివిజన్ అధ్యక్షుడు అస్గర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్ప శ్రీకాంత్,సిరిల్ లారెన్స్, బబ్లు,బిలాల్,సిల్వేరు విజయ్,భాస్కర్,మానస, మధు, దువ్వరాజులు,తిరుపతి, శ్రీనివాస్,పోగుల శ్రీనివాస్,బర్ల రాజ్ కుమార్,శోభన కాలనీ సభ్యులు ఎడ్ల భూపాల్ రెడ్డి, లస్కర్,ఈశ్వర్,వీరస్వామి, రవీందర్ రెడ్డి,రాజు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23,24 తేదీలలో బీబీనగర్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 17:** యాదాద్రి భువనగిరి జిల్లా జూలై బీబీనగర్ మండల కేంద్రంలో జూలై 22, 23 తేదీల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తెలిపారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకుండా దాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈరోజు అన్ని పత్రికలలో ప్రధానంగా వచ్చిన వార్త ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను రెండుసార్లు ఫోటో తీసి ఆన్లైన్లో పంపితేనే కూలీలకు డబ్బులు ఇస్తామని చెప్పడం చాలా దారుణమని అన్నారు. అనేక ప్రాంతాలలో సిగ్నల్ రాక ఇబ్బందులు ఉన్నాయని మరి అలాంటి పరిస్థితులలో కూలీల పరిస్థితి ఏమి కావాలని ప్రశ్నించారు. చట్టంలో ఉన్న ప్రకారం పని




చేసిన వారికి వారం వారం డబ్బులు ఇవ్వాలని ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని చెప్తుంటే మోడీ మాత్రం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ చట్టానికి కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీకి తూట్లు పొడుస్తున్నాడని విమర్శించారు. ఉపాధి రక్షణ కోసం తీసుకోబోయే కార్యక్రమం గురించి సమావేశంలో చర్చించబోతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 71 కేంద్రాల్లో ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని లక్ష మందికి పైగా జీవిస్తున్నారని వారందరికీ ఇంటి స్థలం పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం గుర్తించిన మిగులు భూములు లక్షకు పైగా ఎకరాలు ఉన్నాయని వాటన్నింటినీ భూమి లేని పేదలకు పంపిణీ చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత చట్టాన్ని అమలు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను అందించాలని సూచించారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసి రోజు కూలీ 800కు పైగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీబీనగర్లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ఉపాధి హామీ, ఇండ్ల స్థలాలు, ప్రభుత్వ మిగులు భూములు, ప్రజా పంపిణీ వ్యవస్థ గురించి చర్చించి ఉద్యమాలను రూపొందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దుమ్ము లేపిన "దూసకల్ బిడ్డ"..!

**● షాద్ నగర్ బోనాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి జోష్ ● పటేల్ రోడ్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు ● హాజరైన స్థానిక నాయకులు ప్రముఖులు తదితరులు ● భారీగా తరలివచ్చిన జనం**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** షాద్ నగర్ బోనాల్లో దూసకల్ ముద్దు బిడ్డ, నియోజకవర్గ ప్రజల స్నేహశీలి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి దుమ్ము లేపారు. షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న బోనాలకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అంగనూరు విశ్వం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చేపట్టిన బోనాల సందడిలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోతురాజుల విన్యాసాలు ఒకవైపు, యువత కేరింతలు మరోవైపు ఈ మధ్యలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తనదైన స్టైల్ లో డప్పు దరువుకు చిందులేస్తూ ప్రజలు జోష్ నింపారు. చాలాసేపు బోనాల సందర్భంగా నృత్యాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి చిందులు వేశారు. అమ్మవారిని ఆరాధిస్తూ నియోజకవర్గ ప్రజలు చల్లంగా ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలి



**● ఇందిరా సెంటర్‌లో నష్టపోయిన చిరు వ్యాపారస్తులకు సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో స్థానం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే మురళి నాయక్ సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో వినతి.**

**● స్పందించి మార్కెట్ ను సందర్శించిన ఎమ్మెల్యే స్థానం కల్పించి న్యాయం చేస్తానని హామీ.**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 17:** సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్లో నష్టపోయిన చిరు వ్యాపారస్తులు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఎమ్మెల్యే తో చర్చిస్తూ ఇందిరమ్మ ఇండ్లలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అర్హుల అందరికీ ఇబ్బందులు లేకుండా ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని అన్నారు. గత బిఆర్ఎస్ పదేళ్లలో పట్టాలు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నివేషణ పత్రాలు అందించి ప్రభుత్వ భూముల్లో టాక్సు కట్టి నివాసం ఉంటున్న ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయ్యేలా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి చూడాలని అన్నారు, జాబితాలో పేర్లు వచ్చి కూడా వివిధ సమస్యలతో అర్హులకు కూడా ఇందిరమ్మ ఇండ్లు వస్తలేవని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేతో అన్నారు. ఇందిరా సెంటర్లో చిరు వ్యాపారస్తులు షాపులను మున్సిపాలిటీ వారే నాడు రిబ్బన్ కట్ చేసి నేడు మున్సిపాలిటీ వారే తొలగించారని ఆ సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ దృష్టికి బి అజయ్ సారధి రెడ్డి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ బి మురళి నాయక్ వెంటనే వెంటనే మార్కెట్ ను సందర్శించి నష్టపోయిన వారందరికీ స్థానం కల్పించి న్యాయం చేస్తామని తెలిపారు ఇందిరామ సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో చర్చించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, దేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, కొండమీది రవి, మాలోతు రవీందర్, గీసగాని కుమార్, కవిత, యాకూబ్ పాషా, శ్రీధర్, బోల భద్రయ్య, మోరే సత్తెమ్మ, ఎండి రహీం, ఎండి రఫీ హుస్సేన్, హైమద్, ఎస్ కే యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే జిఎం సంజయ్ కుమార్ వాస్తవ్‌ను కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తొలి అక్షరం/హన్మకొండ : జులై 17:** సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాస్తవ్ ను గురువారం కాజీపేటలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్పాయ్ లు కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ లోని జాన్ పాక ఎల్ సి 63ఏ ను మూసి వేస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో దాని ప్రక్క నుండి కుడా ఆధ్వర్యంలో ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తున్నందున రైల్వే అండర్ బ్రిడ్జ్ కు బదులు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్, కుడా చైర్మన్, వైస్ చైర్మన్ లు రైల్వే జీఎంకు కోరగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వీరి వెంట కుడా పిఓ అజిత్ రెడ్డి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి ఉన్నారు.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనాలు ఈ బోనాల పండుగ



**● రెండవ వార్డులో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మహిళలు ● రాఘవేంద్ర కాలనీ,ఆఫీసర్స్ కాలనీ,భాగ్యనగర్ కాలనీ,క్రిస్టియన్ కాలనీలో ఘనంగా బోనాల ప్రదర్శన ● బోనాలతో హాజరైన పలు కాలనీలకు చెందిన భక్తులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 17:** షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో గల రాఘవేంద్ర కాలనీ, ఆఫీసర్స్ కాలనీ,భాగ్యనగర్ కాలనీ, క్రిస్టియన్ కాలనీ,శ్రీనగర్ కాలనీ, నోబుల్ పార్క్ కాలనీలలో గురువారం ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాలలో సంబురాలు అంబరాన్నంటాయి. బోనాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారు. పలు కాలనీల్లో గ్రామదేవతలు, బొడ్రాయిలను ముస్తాబు చేశారు. అమ్మవారి ఆలయాన్ని రంగులతో పాటు రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. బోనాల ఉత్సవాలను దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు మరియు పలువురు భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి పలు కాలనీల ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం ఈ సంవత్సరం కూడా అమ్మవారు కరుణించి ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుందని భక్తులు ఆకాంక్షించారు. అదేవిధంగా భక్తులు తెల్లవారుజాము నుంచి ఆయా కాలనీలలోని పోచమ్మ దేవాలయాల్లో గ్రామదేవతల ఆలయాలను దర్శించుకునేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో బోనాల ఉత్సవాలతో సర్వత్రా ఆద్యాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తుల కోలాహలం మధ్య గురువారం పోచమ్మ బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. బోనాల ఉత్సవాల్లో వెంపటి పండు, కాశన్న టీచర్, చెట్ల నరసింహ ముదిరాజ్, బైరమోని మహేష్, చెట్ల వెంకటేష్ ముదిరాజ్, గుట్టు యాదవ్, సల్ల మహేష్ ముదిరాజ్, ఆర్ వి రెడ్డి,రెడ్డిమోని శ్రీనివాస్,రాయల అజయ్,నాని వెంకట్,శ్రీను వంశీ, సికే శేఖర్, నరేందర్ రెడ్డి,ర్యాకల ఈశ్వర్ ముదిరాజ్ మరియు పలువురు కాలనీవాసులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.